ఏముంది నాన్నా?

కొలకలూరి

నా కప్పుడు ఇరవై ఏళ్ళు. చిన్నక్కయ్యకు మొదటి సంతానం, కూతురు పుట్టిందంటే ఎంతో సంతోషం కలిగింది. ఎందుకో మొదటి నుంచి నాకు ఆడవాళ్ళంటే ఉన్నంత వాత్సల్యం మగవాళ్ళంటే లేదు. అందుకు కారణం నలుగురు అక్కలకు నేనొక్కణ్ణే తమ్ముణ్ణి కావటం కావచ్చు.

ఆఫీసుకు సెలవయినా పెట్టకుండా వెళ్ళి పోయి, చిన్నారి పాపాయిని చూచి తిరిగివచ్చి ఆఫీసులో చివాట్లు తిన్నాను.

ఆరోనెలలో రాణి ఎలావుందో చూడాలనిపించి వెళ్ళాను.

ఎరుపుశరీరం, గుండ్రని కళ్ళు, పాల బుగ్గలు, లేత పెదవులు, బొద్దు శరీరం, ఎంతో అందంగా ఆరోగ్యంగా వుంది రాణి.

[illegible], తలస్నానం చేయించి, సాంబ్రాణి పొగవేసి, రాణిని ఉయ్యాలలో పడుకో బెట్టింది అక్క. కాళ్ళూ చేతులూ ముఖం దగ్గర పెట్టుకొని బుంగమూతి తెరిచి, చొంగ కార్చుతూ, ఆడుకొంటూ వుంది రాణి.

నేను ఉయ్యాల వూపుతూ కూర్చున్నాను. పాప బాగా ఆడుకొంటూ వుంది. నాకు చెల్లెళ్ళు లేరు. అందరూ అక్కలే! రాణి మీద ఎందుకో చాలా ఇష్టం! ఉయ్యాల లోంచి తీసుకొని భుజంమీద వేసుకొన్నాను.

నా చొక్కా చల్లగావుంటే చూశాను. రాణి బట్టలు తడిపింది. పడుకోబెట్టి ఊపుతూ కోపంగా చూస్తే, నవ్వింది.

బుగ్గలు నొక్కులు పడ్డాయి. కను రెప్పలు కదిలాయి కళ్ళు గుండెల్లోకి చూశాయి. నోరు తెరవకుండా సుతారంగా నవ్వింది రాణి.

* * *

నా కప్పుడు ఇరవై అయిదేళ్ళు. రాణికి అయిదేళ్ళు! పుట్టినరోజు పండుక్కు అక్క వ్రాస్తే వెళ్ళాను.

బర్త్ డే ప్రెజెంటేషన్లు చాలా తీసుకు పోయాను. బొమ్మల పుస్తకాలు, గౌన్లు, స్వీట్లటిన్లు. చాలా!

అన్నీ అక్కకిచ్చాను.

'నా కెందుకురా! దానికివ్వు' అంది. రాణి అన్నీ తీసుకొంది. ఆ రోజు నేను తీసుకుపోయిన గౌను వేసింది అక్క!

అయిదేళ్ళకే బాగా పెరిగింది.

బొద్దుగా వుంది. ఎన్నో మాటలు, మాటల పుట్ట. నర్సరీ సాంగ్స్ చాలావచ్చు. ఎప్పుడూ ఎగురుతూ వుంటుంది. ఇంగ్లీషూ తెలుగూ చాలా పాటలు ఏక్షన్‌తో నేర్చుకొంది. కాన్వెంట్‌లో ప్రీ బేసిక్ క్లాసు!

ఫేక్టరీ అయినా ఆగుతుంది రాణి నోరు ఆడటం ఆగదు. వాగుడు తప్పితే ఎగురుడు, కాదంటే నోరు! నోట్లో ఏం వేసుకొన్నా మర ఆడించినట్టే! మరు క్షణం నోరు ఖాళీ అయిపోతుంది.

సాయంకాలం హాలులో అందరం కూర్చున్నప్పుడు అక్క రాణితో అంది.

'మామను చేసుకొంటావుటే బాగా చూచుకొంటాడు.'

బిత్తరపోయి దిక్కు తెలియకుండా చూస్తూ అంది.

'ఈ మామనా?'

'అవును. ఏం?' అక్క.

'నా కొద్దు పాడు!' అంటూ నా జుత్తు విడా పెడా పెరికేసి ఎగురుతూ రాణి వెళ్ళి పోబోతుంటే చేయి పట్టుకొన్నాను.

కోపంగా ముఖంలోకి చూస్తే నవ్వింది.

బుగ్గలు నొక్కులు పడ్డాయి. కను రెప్పలు కదిలాయి. కళ్ళు గుండెల్లోకి చూశాయి. నోరు తెరవకుండా మతా— నవ్వింది.

* * *

రాణి కప్పుడు తొమ్మిదోఏడు!

హైస్కూలులో చేర్చుతున్నాం, రమ్మని వ్రాస్తే వెళ్ళాను. తొమ్మిది ఏళ్ళలో అక్కయ్యకు మళ్ళీ పిల్లలు కలగలేదు.

రాణి గారాలకూతురు. ఆ రోజు ఇల్లంతా చాలా సందడిగా వుంది.

'బావయ్యకు సెలవు దొరకలేదు. దాన్ని నువ్వే స్కూలులో చేర్చి రారా!' అంది, అక్క.

రాణిని స్కూలుకు తీసుకుపోయాను. అడ్మిట్ చేయించాను. మధ్యాహ్నం ఇంటికి వచ్చాను రాణితో. రాణి అందంగా, ఆరోగ్యంగా ఆనందంగా వుంది

అన్నం ముందు కూర్చున్నాను.

అక్క అడిగింది.

'పెళ్ళి చేసుకోవేమిరా?'

నే నేమీ మాట్లాడలేదు.

'మాట్లాడవేమిరా?'

'నువ్వే చెయ్యి' అన్నాను నవ్వుతూ,

'అమ్మా నాన్నలు తెచ్చిన సంబంధాలు [illegible]కొన్నావు ఇక నేను చెయ్యాలి నీకు' అంటూ నేయి వడ్డించింది.

మరేమీ సంభాషణ సాగలేదు.

సాయంకాలం నోట్‌బుక్స్, టెక్స్టుబుక్స్ పెన్ను కొనితెచ్చాను. రాణి చూస్తూవుంది. అక్కకిచ్చాను.

రాణికి అక్క పెన్ను ఇస్తూ 'మామయ్య ఇచ్చాడే' అంది.

అటూ ఇటూ చూచి, 'ఛీ ఏం బాగా లేదు' అంది రాణి.

'రాణీ! నిజంగా బాగాలేదా నీకు' అని చేయి పట్టుకొని కోపంగా చూస్తూ అడిగితే నవ్వింది.

బుగ్గలు నొక్కులు పడ్డాయి. కను రెప్పలు కదిలాయి, కళ్ళు గుండెల్లోకి చూశాయి. నోరు తెరవకుండా మతారంగా నవ్వింది.

* * *

రాణి కప్పుడు పదమూడేళ్ళు. స్కూల్లో ఫోర్తుఫారం చదువుతూ వుంది.

రాణి రజస్వల అయిందని అక్క దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. అమ్మ నాన్న ఉత్తరంలో ఏమేమి తేవాలో వ్రాసి అన్నీ నన్నే తీసుకురమ్మని, అమ్మాయిదగ్గరే కలుసుకొందామనీ వ్రాశారు.

నాకు ఎంతో సంతోషమయింది.

అన్నీ తీసుకొని బయలుదేరాను.

బంధువులతో అమ్మలక్కలతో ఇల్లంతా కళకళలాడుతూ కనులపండుగలాగా వుంది

ఆరోజంతా హడావుడిగా ఆపనీ ఈపనీ జరుగుతూ వుంది.

సాయంకాలం హాలులో అందరం కూర్చుని వున్నాము. సంభాషణ అనుకోకుండా నావైపు మళ్ళింది.

'వాడికి నీ కూతురు అయినా నచ్చుతుందేమో అడగవే' అంది అమ్మ.

'అంతకంటే నాకేంకావాలి. వాడికిష్టమైతే' అంది అక్క.

'ఏమిరా?' అంది అమ్మ.

నవ్వాను. ఎంతో తీపిగా నవ్వివుంటాను. 'రాణి పసిపిల్ల' అన్నాను. లేచి తోటలోకి వచ్చాను.

నేను తెచ్చిన చీరె కట్టుకొని, తోటలోకి వచ్చి పూలు కోస్తూవుంది రాణి. పూసిన పందిరిలాగా వుంది,

నన్ను చూచి అరిందాలాగా 'ఇక్కడున్నావా మామయ్యా! నన్ను నీకిచ్చి పెళ్ళి చేస్తారటగా' అంది.

నవ్వాను.

నాపసానిలా ముంజెంగులు ముంగాళ్ళ మీద జీరాడుతూవుంటే చీరె సరిచేసుకొంటూ దగ్గరకు వచ్చింది.

'ఏం?' అన్నాను.

'చీరె ఏం బాగాలేదు మామయ్యా' అంటూ నవ్వింది. జడ చేతికి తగిలింది. పట్టుకొన్నాను.

'నిజమే!' చిరుకోపంగా అడిగితే, జడ విడిపించుకొంటూ నవ్వింది.

బుగ్గలు నొక్కులు పడ్డాయి. కను రెప్పలు కదిలాయి. కళ్ళు గుండెల్లోకి చూశాయి నోరు తెరవకుండా మతారంగా నవ్వింది రాణి.

* * *

రాణికప్పుడు పదహారేళ్ళు. స్కూల్ ఫైనల్ పరీక్ష వ్రాసింది. అక్కదగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది.

పేరంటం కూతురుకు పెళ్ళి సంబంధం చూడమని.

నావల్ల ఏమవుతుంది? నాపెళ్ళి చేసుకోలేని నేను రాణి పెళ్ళిసంబంధం ఎలా చూడగలను?

నా అసమర్థతపట్ల నాకే అసహ్యం వేసింది. జవాబు వ్రాయకుండా వూరుకొన్నాను.

నెలరోజులకు మళ్ళీ ఉత్తరం వచ్చింది. పిల్లను చూడటానికి ఎవరో వస్తున్నారు రమ్మని.

నేను పోయి ఏం చేయగలను? ఏమీ చేయలేను! పోకుండా ఉండటం ఎలా? వెళ్ళాలి? అక్క రమ్మని వ్రాసిందికాబట్టి వెళ్ళాను.

వాళ్ళు వచ్చారు. రాణిని చూచుకొన్నారు. నచ్చిందని చెప్పారు. తాంబూలాలు పుచ్చుకొన్నారు.

కుర్రాడు ఇంజనీరు. ఒక్కడే కొడుకు చాలా ఆస్తిపరులు.

అక్క బావదగ్గరకు పోతూ తీసుకుపోయింది ఏమీ లేకపోయినా, మేము ఏమీ ఇవ్వలేకపోయినా, రాణికి కట్నం చాలా ఇస్తాలని ఇవ్వగలబావ నిరయించుకొన్నాడు. ఏమాలోచిస్తే ఆస్తిఅంతా రాణిదే!

ఆ సాయంకాలమే బయలుదేరాను. ఆఫీసులో ఫైళ్ళు పెరిగిపోతాయనే చింతతో!

ఆరోజంతా రాణి కనిపించలేదు. రాణి ఎక్కడుంది అని అడగటానికి ఎందుకో బాధ కలిగింది.

గేటు దగ్గరకు వచ్చి వెనక్కు చూస్తే కిటికీలోంచి రాణి కనిపించింది.

కళ్ళల్లో నీటిబిందువులు నిలిచి వున్నాయనిపించింది. ఆనందభాష్పాలో! విషాద బిందువులో!!

ఒక్క అడుగు వెనక్కు వేశాను. చూస్తుంటే ఆమె నవ్వింది.

బుగ్గలు నొక్కులు పడ్డాయి. కను రెప్పలు కదిలాయి. కళ్ళు గుండెల్లోకి చూశాయి. నోరు తెరవకుండా మతారంగా నవ్వింది రాణి.

* * *

రెండువారాల్లో పెళ్ళికార్డు వచ్చింది, అంతకు వారంముందే ప్రమోషన్ రావటం వల్ల పనిభారంవల్ల రాణి పెళ్ళికి వెళ్ళలేక పోయాను.

పెళ్ళయిం తర్వాత రాణికి స్వేచ్ఛ వచ్చిందో ఏమో ఉత్తరం వ్రాసింది.

అందులో సంగతి ఏమీలేదు. ఫలానా

తారీఖు ఫలానా రైలులో విశాఖపూరు మీదుగా అత్తవారింటికి వెళుతున్నాను భర్తతో అని మాత్రమే వుంది.

స్టేషన్ దగ్గరకు పోయాము. రైలు వచ్చింది. ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో కనిపించింది రాణి రైలెక్కాను.

భర్తను పరిచయం చేసింది.

చక్కగా వున్నాడు. ఆరోగ్యంగా వున్నాడు. అంతకంటే అన్ని అందాలా రాణి బాగుంది.

ఏమేమో మాట్లాడింది.

మాటల్లో పెళ్ళికి రాలేదేమని అడిగింది.

'కార్యభారంవల్ల' అని చెప్పాను.

నమ్మనట్లు చూచింది.

గార్డు విజిల్ వూదాడు ఇంజన్ కూత వేసింది. కంపార్టుమెంటులోంచి దిగాను.

'శేమ నమ్మను'

'నిజంగా నమ్మవా?'

రైలు కదిలింది.

'ఉహూ!' తల అడ్డంగా వూపింది. కోపంగా చూశాను. నవ్వింది.

బుగ్గలు నొక్కులు పడ్డాయి. కను రెప్పలు కదిలాయి. కళ్ళు గుండెల్లోకి చూశాయి. నోరు తెరవకుండా మతారంగా నవ్వింది రాణి.

* * *

రెండేళ్ళు తిరక్కుముందే—రాణి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది.— రాణికి ఆడపిల్ల.

ఎంతో సంతోషంతో వెళ్ళాను.

పాపాయి ఎంతో ముచ్చటగావుంది. ఎంత

ఏముందినాకు?

సేపు చూచినా తనివి తీరటంలేదు.

అంత అందాలరాశి నే నెప్పుడూ చూడలేదు.

'పాపాయిది అంతా తాత పోలికే' అంటుంటే ఎందుకో అమితంగా సిగ్గు కలిగింది. అందరూ అదే మాట అంటే నాకు ప్రాణం పోయినంత పనయింది. ఎంత ఆనందమో!

పసిగందుకు పాలిచ్చి, వచ్చి, అన్నం వడ్డిస్తున్న రాణిని చూస్తుంటే అక్కయ్య గుర్తుకు వచ్చింది.

'పాప నీ పోలికేనట!'

'అవును అందరూ అంటున్నారు'

ఆ రోజు ఎంత అన్నం తిన్నానో నేను చెప్పలేను. కొన్ని పందలఏళ్ళనుంచి, అతిశయోక్తి కావచ్చుగాక, అన్నం ముఖం ఎరుగని మనిషిలాగా అన్నం తిన్నాను.

'మీ రెందుకు పెళ్ళి చేసుకోరు!' అడిగింది రాణి తమలపాకు చుట్టి ఇస్తూ.

'నేనా?' నవ్వి వూరుకొన్నాను.

పాపకేవో కానుకలు కొనిఇచ్చి బయలుదేరుతున్న సాయంకాలం 'మనుమరాలు ఎలా వుంది?' అని అడిగింది.

'బాగుంది'

'పెళ్ళాడకూడదూ!'

కోపంగా చూస్తే నవ్వింది.

బుగ్గలు నొక్కులు పడ్డాయి. కను రెప్పలు కదిలాయి. కళ్ళు గుండెల్లోకి చూశాయి. నోరు తెరవకుండా మతారంగా నవ్వింది రాణి.

* * *

నాకు అరవై ఏళ్ళు. పెళ్ళికీ నాకూ చుక్కెదురు అయింది. రాణికి ఇద్దరు ఆడపిల్లలు ఇద్దరు మగపిల్లలు. పెద్దకూతురు యం. బి. బి. యస్. పూర్తి చేసింది. పెద్దకొడుకు ఇంజనీరు అయ్యాడు. చిన్నకొడుకు బి. ఏ. చదువుతున్నాడు. రాణి దగ్గర్నుంచి ఆ రోజు వచ్చిన ఉత్తరంలో అత్యవసరమైన పనివుంది, వెంటనే రమ్మని వ్రాసింది.

రిటైర్ అయి నెలకు రెండువందల ఏభై పెన్షన్ పుచ్చుకొంటూ స్వంత యింట్లోంచి ఎక్కడికీ పోకుండా జీవితంలో పరమార్థ్యాయం ఒంటరిగా చదువుకొంటున్న నాకు స్థలం మార్పు అంటే భయం కలిగింది.

అయినా వెళ్ళాను.

భర్త అలిగి, ఆఫీసుకు సెలవుపెట్టి ఇంట్లోనే వున్నాడు. ఆఫీసు ఫైళ్ళు వస్తే సంతకం చేసి పంపుతున్నాడుగాని భార్యతో మాట్లాడటంలేదు.

సంగతేమిటంటే రాణి చెప్పింది.

ఎం. ఏ. చదివిన అమ్మాయి ఎవర్నో ప్రేమించిందట. పెళ్ళాడతానందట. అందుకామె అంగీకరించిందట. ఆయన ఒప్పుకోలేదట.

ఇంజనీరయిన కొడుక్కు పెళ్ళిసంబంధాలు వస్తున్నాయట. బుద్ధిలో నా పోలికేనట! పెళ్ళి వద్దంటున్నాడట వాడి ఇష్టానికి వ్యతిరేకంగా చెప్పవద్దు అందట రాణి. ఏదో మంచిసంబంధం వుంటే అదే చేయాలని ఆయన పట్టుదలట.

రాణీ, భర్తకూ మధ్య పిల్లల విషయంలో తగాదా ద్విగుణీకృతమై పెరిగిపోయిందట.

రోజూ సాయంకాలం నడవటం నాకు అలవాటు అయింది అలాగే బయలుదేరాను. రాణి భర్త వెంట వచ్చాడు. తోవలో మాకు పిల్లలమీదే సంభాషణ.

రాణి చెప్పే విషయం నాకు అన్నివిధాలా నచ్చింది, ఆమె అభిప్రాయం గౌరవించటం శ్రేయస్కరమని చెప్పాను. రెండుగంటలకు తిరిగి వచ్చామింటికి.



ఆరోగ్య అనారోగ్య
పరిస్థితులలో మహిళలు
ఆరోగ్య
సౌభాగ్యములకు
ఆధారపడునది
లోధ్ర
60 సంవత్సరముల పైగా
ప్రసిద్ధినొందినది

కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజెంట్లు
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ . సికిందరాబాదు . మధుర
బరహంపురం . బెంగుళూరు

ఏజెంట్లు కావలెను
సుప్రసిద్ధమైన "ఎన్‌కార్" ఆల్ వరల్డ్
పోర్టబుల్ ట్రాన్
సిస్టరు అమ్మకమునకు
35% కమిషన్ మీద

ఏజెంట్లు కావలెను. నిబంధనలకు, శాంపిల్ ట్రాన్‌సిస్టరునకు వ్రాయండి.
JAGEE CO. (WAPM-57)
Post Box 1115 Delhi-6.

ఉచితము ! ఉచితము!!!
తెల్ల మచ్చలు
మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌సాఫ్' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతి వహించి యున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం, ఆపైన కొన్నిరోజులలో పూర్తిగా బాగుచేయు శక్తిగలదు. ఉచితంగా ఒక పాకెట్ మందుఇవ్వబడును. నకిలీచూచి మోసపోకండి.
Bengal Ayurved Bhawan (S)
P. O. Katri Sarai, (Gaya) India

ఏముందినాకు?

రాత్రి అన్నం వడ్డిస్తున్న రాణిని చూస్తుంటే చిన్నతనంలో ప్రతిసారీ నాకు అన్నం తినిపించే అమ్మ గుర్తుకువచ్చింది.

'మీరు ఇక్కడే వుండిపోకూడదూ!' అంది పెరుగు వేస్తూ.

'నేనా?' అన్నాను నవ్వుతూ.

'అవును. మీకుమాత్రం ఎవరున్నారు. ఇక్కడే వుండండి మాకు తోడుగా వుంటారు' అంది.

'వద్దులే, నా యిల్లే నాకు సర్వస్వం. రేపు వెడతాను'

భోజనం పూర్తయింది.

ఆ రాత్రి నూత్న దంపతులువంటి భార్యా భర్తల గదిలోంచి వినిపించిన నవ్వులు నాకు జోల పాడినట్లున్నాయి. హాయిగా నిద్ర పోయాను.

తెల్లవారింతర్వాత వెళుతుంటే గేటు దాకా వచ్చింది రాణి.

'వెళ్ళొస్తాను' చెప్పాను.

'జాగ్రత్తగా వెళ్ళిరండి' అంది.

'అంతే!'

'రెండుగంటల్లో అంత పట్టుదలమనిషి మనసు మార్చారుగానీ, ఇన్నేళ్ళలో మీమనసు మార్చుకోలేకపోయారు'

'అంతే!' అంటూ కోపంగా నవ్వుతూ చూస్తే, నవ్వింది.

బుగ్గలు నొక్కులు పడ్డాయి. కను రెప్పలు కదిలాయి. కళ్ళు గుండెల్లోకి చూశాయి. నోరు తెరవకుండా సుతారంగా నవ్వింది రాణి.

* * *

రాణికి నలభై అయిదేళ్ళు. ఒకరోజు ఆమె దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది.

ఆయన చనిపోయాడు.

హడావుడిగా బయలుదేరివెళ్ళాను. వెళ్ళే సరికే సంస్కారం పూర్తయింది.

రాణి మూర్తీభవించిన దైన్యంలాగా వుంది. ఆమెను ఓదార్చాలనుకొన్న నేను కంట తడిపెట్టుకొంటుంటే జాలిగా తుడిచి 'విచారించకండి' అని ఓదార్చింది.

అక్కణ్ణుంచి రెండు వారాలు అయినా రా బుద్ధి పుట్టలేదు నాకు.

ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేసుకొంటున్న పిల్లలు ఆస్తి విషయాలు తేల్చుకొని వెళ్ళిపోయారు. వాళ్ళ ఆస్తుల పంపకాల మాటల్లో ఒక్క మాట కూడా ఆమె మాట్లాడలేదు. నేను లేకపోతే ఆమెకు అన్యాయం జరిగివుండేదని నేను అనుకొంటే, ఆమె అలా అనుకోలేదు.

పిల్లలు వెళ్ళిపోయాక అంతంత ఇంటిలో ఆమె ఒక్కతే పనివాళ్ళతో ఎలా వేగుతుందో నాకు అర్థం కాలేదు.

నేను వెళ్ళిపోతానన్నప్పుడు ఆమె వద్దనలేదు. బయలుదేరుతూ నేనే అన్నాను.

'ఇక్కడెందుకుండాలి నువ్వు! నా దగ్గరే వుందువుగాని వెళదాం రాకూడదూ?'

'నేనా?'

'ఆఁ! నువ్వే! రారాదూ!' కోపంగా అడిగితే నవ్వింది.

బుగ్గలు నొక్కులు పడ్డాయి. కను రెప్పలు కదిలాయి. కళ్ళు గుండెల్లోకి చూశాయి. నోరు తెరవకుండా సుతారంగా నవ్వింది రాణి.

* * *

అయిదేళ్ళు గడిచాయి. నాకు డెబ్భై ఏళ్ళు. రాణి ఏభై. నాకు వంట్లో శక్తి సన్నగిల్లిపోతు వుంది. ఏమిటో ముసలితనం అంత శాపం లేదనిపిస్తుంది. ఎవరూ—నా అనేవాళ్ళు ఎవరూ లేని ఈ జీవితం నరకం కంటే అన్యాయంగా వుంది.

అనిశ్చిత జీవితానికి పర్యవసానం నేను దోషరహితంగా, నిర్మల జీవితం జీవించాననే తృప్తికాని పొందింది ఏమీలేదు. నేను ఇలా కావటం ఎవరికోసం? నా కోసం కాదు! మరెవరికోసం? నాకు తెలియదు!

రాణి ఉత్తరం వ్రాయించింది.

ఆమెకు ఆరోగ్యం బాగాలేదట, వెంటనే రమ్మని వుంది.

గుండెలు గుబగుబలాడాయి. ఇంత ముసలితనంలోనూ, నాకు ఎంతో శక్తి వచ్చింది. బయలుదేరాను.

నేను వెళ్ళేసరికి ఆమె మంచంమీద వుంది. లేవలేదు. ఇల్లంతా హడావుడిగా వుంది. పిల్లలూ, పిల్లలపిల్లలూ అంతా వచ్చారు.

ఆ రోజంతా ఆమె ఏమీ మాట్లాడలేదు. మాట పడిపోయిందన్నారు కాని 'వచ్చారా? రారేమో—అను—కొన్నా.' అంది. ఆ తర్వాత ఏదో చెప్పబోయింది. చెప్పలేక పోయింది. నీరసంగా తల కొట్టుకొంది. ఆ

పట్టుకొని మంచంమీద కూర్చున్నాను. కళ్ళు మూసుకొంది.

గంటసేపు విలవిలలాడి కళ్ళు తెరిచింది. నా వైపు చూసింది. ఆమె కళ్ళలోని చైతన్యాన్ని నా కళ్ళు పీల్చుకొన్నాయేమో ఆమె కళ్ళు నిర్జీవాలయ్యాయి.

ఇల్లంతా ఘొల్లుమంది.

తెల్లవారేసరికి బంధువులంతా వచ్చారు. ఇక వచ్చేవారు ఎవరూ లేరనుకొన్న తర్వాత శవసంస్కారానికి ఏర్పాట్లు మొదలయ్యాయి

శవవాహకులకోసం చూస్తున్నారు. నేను మోస్తానంటే 'నువ్వు ఎందుకు ముసలి వాడివి,' 'నీ కెందుకు అసలే వార్ధక్యం' అన్నారు ఎందరో. నేను వినిపించుకోలేదు. నేను కూడా ఒకణ్ణి రాణిని స్మశానానికి మోసుకుపోతున్నాం.

నేను ఎత్తుకొన్న పిల్ల, నా కళ్ళముందు పెరిగిన అమ్మాయి, నా అంత అయిన రాణి, నాకు నీతి చెప్పగల స్త్రీ నాకంటే ఎదిగి పోయిన రాణి, స్మశానానికి వెళుతూవుంది. నేను పుట్టినప్పుడు ఎక్కడున్నానో ఇంత వయస్సులో అక్కడే వున్నాను.

ఎక్కడనుంచో ఇక్కడ పడిన రాయిని నేను. నా కళ్ళముందే పడిన గింజ ఆమె, ఆమె మొలకెత్తింది నా ప్రక్కనే పెరిగి పెద్దదయింది. విశాలవృక్షం అయింది నాకు కూడ నీడనిచ్చింది. పూలు పూసింది పళ్ళు కాచింది. గింజలనిచ్చింది. గింజలు మళ్ళీ మొక్కలూ వృక్షాలు అవుతున్నాయి. అయితే ఈ రాయి ఇలాగే వుండిపోయింది, ఎండకు వేడి ఎక్కుతూ వానకు చల్లబడుతూ చలనం లేకుండా ఎదుగుబొదుగూ లేకుండా.

రాణిని ఎండు కట్టెవంటి రాణిని, కట్టెలమీద పడుకోబెట్టారు. పెద్దకొడుకు కొరివి పెట్టాడు. కట్టెలు అంటుకొన్నాయి

ఇక నాకేముంది? నా జీవితానికి అర్థం ఏముంది? నాకేం మిగిలింది? ఏమిటిది? అని విచారం కలిగింది కళ్ళవెంట నీళ్ళు వచ్చాయి. నాకేం మిగిలింది అనుకొంటూ కోపంగా ఆమె ముఖంలోకి చూస్తే ఆమె నవ్వింది.

బుగ్గలు నొక్కులు పడ్డాయి. కను రెప్పలు కదిలాయి కళ్ళు గుండెల్లోకి చూశాయి నోరు తెరవకుండా సుతారంగా నవ్వింది రాణి. ●



ఈ 'ఎవరెడి' స్విచ్
సంవత్సరం తరువాత
సంవత్సరం చాలా
చక్కగా పనిచేస్తూ
ప్రకాశవంతమైన
కాంతినిస్తుంది.

అంతగా ఆదారపడదగినవి 'ఎవరెడి' లాక్ స్విచ్‌లు కనుకనే సంయుక్త రాష్ట్రాలు 1966 సంవత్సరంలో 18 లక్షలు ఖరీదు చేసేరు.

నెం.. 6551
రూ. 8.00



నెం. 4541
రూ. 4.50



25 రకాలకు పైగా వున్న 'ఎవరెడి' టార్చిలలో మీకు నచ్చిన దానిని ఎంచుకోండి.

బ్యాటరీలు మరియు పన్నులు అదనం

మంచి టార్చికి 'ఎవరెడి' బ్యాటరీలు చాలా అవసరం. అవి శ్రేష్ఠమైనవి. వాడికకూ వాడికకూ మధ్య విరామంలో అవి శక్తిని కూడగొట్టు కొనుటచేత తేజోవంతమైన కాంతిని ఉత్పత్తి చేస్తూ చాలాకాలం మన్నుతాయి.

950 బ్యాటరీలు ఒక్కొక్కటి 70 పైసలు, పన్నులు అదనం

బెజవాడ వెంకన్న అండ్ సన్స్.
బజార్,
రాజమండ్రి.